


ఎస్ ఎస్ స్టీవెన్స్ హాంగ్ కాంగ్ నుంచి బయలుదేరి రెండు రోజులవుతోంది కలకత్తా చేరాలంటే మరో మూడు రోజుల ప్రయాణం పూర్తిగా పాసెంజర్ లైనర్ కాకపోవడంతో అందులో మూడువందల ఏంది ప్రయాణీకులకంటె ఎక్కువ లేరు చాలా మట్టుకు సెలవల్లో ఇళ్ళకు వెడుతున్న లేబర్. మిగిలినవాళ్లు భారత దేశానికి విహాయారత్రకు వెడుతున్న టూరిస్టులు. ఫస్ట్‌క్లాస్ కాబిన్స్‌లో ప్రయాణం చేస్తున్నవారు వీరి వినోదానికి నౌకలోనే అన్ని ఏర్పాట్లు ఉన్నాయి లైబ్రరీ, బిలియర్డ్స్, స్లాట్ మషీన్స్ ఇవేకాక డ్యూటీఫ్రీబార్ వీటన్నిటినీ మించింది కాప్టన్ మల్హోత్రా కాబిన్-దగ్గర్లోవున్న వి ఐ పి. డీలక్స్ కాబిన్ సాధారణంగా డబ్బు పుష్కలంగావుండి. హనీమూన్‌కి





వెళ్ళే కొత్త దంపతులు ఆ కాబిన్ అటాచ్డ్ బాత్ - వీటితో ఫైవ్‌స్టార్
రిజర్వు చేయించుకుంటుంటారు ఏర్ హోటల్ సూట్ కంటే ఘనంగా
కండిషనర్, వీడియో, రిఫ్రిజిరేటర్, వుంటుంది. అయితే ఈ సారి డీలక్సు

కాబిన్‌లో ప్రయాణం చేస్తున్నది హైదరాబాద్‌కు చెందిన బిజినెస్ మాగ్నెట్ సుందర్రావు, ఆయన పార్టనర్ దామోదర్. సాధారణంగా సుందర్రావు ఫ్లైయిట్‌లో తప్ప ప్రయాణం చెయ్యడు ఈసారి షిప్‌లో బయలుదేరడానికి కారణం ఆయనకి తీరిక ఎక్కువైకాదు నెల్లాళ్ల క్రితం ఆయన ఎక్స్‌పోర్టు కాంట్రాక్టు ఒకటి ఫైనలైజ్ చెయ్యడానికి హాంగ్‌కాంగ్ వెళ్లి, అక్కడ జబ్బు పడ్డాడు. హఠాత్తుగా ఆయనకు గుండె పోటువచ్చి, అక్కడే హాస్పిటల్‌లో అడ్మిట్ కావలసి వచ్చింది గత్యంతరంలేక, తన పార్ట్‌నర్ దామోదర్‌ని వెంటనే బయల్దేరి రమ్మని కేబుల్ ఇచ్చాడు. దామోదర్‌కి ఆయనకున్నంత బిజినెస్ అనుభవం లేదు. అందుకే నర్సింగ్ హోమ్‌లోనే ట్రీట్‌మెంట్ పొందుతూ, దామోదర్‌చేత పనులన్నీ చేయించి, ఎక్స్‌పోర్ట్ కాంట్రాక్ట్ పత్రాలు పూర్తి చేయించుకున్నాడు. ఇదంతా జరిగేందుకు పదిరోజులుపట్టింది అప్పటికి ఆయన కొంచెం కోలుకొని, డిస్చార్జి చేయమని అడిగాడు. అయితే హై ఆల్టిట్యూడ్‌లో విమాన ప్రయాణం అపాయకరం కాబట్టి సముద్ర ప్రయాణమే చేయవలసిందని కార్డియాలజిస్ట్ చెప్పడంతో, ఇలా షిప్‌లో బయలుదేరక తప్పలేదు. ప్రయాణంలో ఏటువంటి ఇబ్బంది వుండకూడదని లగ్జరీ కాబిన్ బుక్ చేసుకున్నారు.

హాంగ్‌కాంగ్‌లో మిట్సుయీ కంపెనీవారి ఎక్స్‌పోర్ట్ ఆర్డరు సంపాదించగలిగినందుకు సుందర్రావుకి ఎంతో ఆనందంగావుంది. అనుకున్న ప్రకారం ఆర్డర్ పూర్తి చేసేస్తే, కొన్ని కోట్ల రూపాయల ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ సంపాదించవచ్చు. అంతేకాదు ... తన ఎక్స్‌పోర్ట్ హౌజ్‌కి ఈ ఏడు ప్రభుత్వం తరఫున అవార్డుకూడా వస్తుంది కానీ, దామోదర్ మానసిక పరిస్థితి దీనికి విరుద్ధంగా వుంది. మనస్సులో చికాకుతోపాటు సుందర్రావుపట్ల ద్వేషం। సుందర్రావు ఉత్సాహంగా కాంట్రాక్టు విషయాలు మాట్లాడుతుంటే అతను పరధ్యాన్నంగా సమాధానం చెపుతున్నాడు. ఒక్కొక్కసారి ఆలోచనల్లో మునిగిపోయి సుందర్రావు పలకరిస్తే ఉలిక్కి పడుతున్నాడు. ఏమిటంటే సముద్ర ప్రయాణం తనకు పడదని సర్దిచెప్పేస్తున్నాడు.

కానీ అసలు సంగతి . అదికాదు

హైదరాబాదు చేరుకోగానే హాంగ్‌కాంగ్ కాంట్రాక్టు పనులకోసం తమ కంపెనీకి రెడీక్యాష్ అవసరంవుంటుంది దానికోసం సుందర్రావు బాంక్ వాళ్లని క్యాష్ స్టేట్‌మెంట్ అడుగుతాడు. ఇంకేముంది? అకౌంట్సులో తనుచేసిన గల్లంతు బయటపడుతుంది. సుంద




్రావు విదేశాలకు వెళ్లగానే షేర్ మార్కెట్‌లో స్పెక్యులేషన్ కోసం తను బ్యాంక్ నుంచి తీసుకున్న అయిదు లక్షల గురించి ఏమని సంజాయిషీ ఇవ్వాలి? సుందర్రావుకి నిజం తెలిస్తే తనని నిలదీసి అడుగుతాడు. తను తప్పు ఒప్పుకొని క్షమించమని అడిగినా లెక్కచెయ్యకుండా తనతో పార్ట్‌నర్‌షిప్ రద్దు చేసుకుని తనమీద క్రిమినల్ కేసు పెడతాడు. అసలు తను సుందర్రావు పార్ట్‌నర్ అన్న పేరేగానీ నిజానికి అధికారాలన్నీ సుందర్రావువే. పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంటు ప్రకారంకూడా తనకు ఎటువంటి స్వాతంత్ర్యమూ లేదు. అసలు సుందర్రావుకి హార్ట్‌ఎటాక్ వచ్చిందని తెలిసినరోజు, ఇక అతను మరో మూడు నెలలదాకా తిరిగిరాడనీ, ఈలోగా తను షేర్స్‌లో పోగొట్టుకున్న డబ్బు సర్ది వేయవచ్చనీ అనుకున్నాడు. కానీ అలా జరగలేదు.

"సుందర్రావు చచ్చిపోతే తన సమస్యలన్నీ తీరిపోతాయి" అన్నది అతని మనస్సులో ఏనాటినుంచో వుంది. సుందర్రావుకి మరోసారి గుండెపోటు వచ్చి చచ్చిపోతాడేమోనన్న ఆలోచనే పదిరోజులుగా రోజూ దామోదరాన్ని ఊరడిస్తోంది. కానీ హాంగ్‌కాంగ్ నుంచి బయలుదేరినప్పటినుంచీ, మరో కొత్త ఆలోచన . . .

సుందర్రావుని చంపెయ్యాలి!

అవును. సుందర్రావు ఛస్తే తనకెటువంటి ఆటంకం వుండదు. కోట్లు విలువచేసే బిజినెస్‌కి ఏకైక యజమాని అవుతాడు తను. బిజినెస్‌లో సుందర్రావుకున్నంత తెలివితేటలూ పలుకుబడీ తనకు లేకపోయినా, తన పదిహేనేళ్ల అనుభవంతో ఎలాగోలాగ

పని నడిపించవచ్చు పయిగా తనఖర్చు లకి ఎవ్వరూ అడ్డుచెప్పేవారుండరు... ఊహలో తేలిపోతున్నాడు దామోదర్.

...కానీ సుందర్రావుని చంపడ మెలా? షిప్ కలకత్తా చేరుకోకముందే ఈపని చేసెయ్యాలి చాలా తెలివిగా ప్లాన్ వెయ్యాలి, ఎవరికీ తనమీద అనుమానం రాకుండా..

ఆలోచనల్లో మునిగిపోయిన దామోదర్ స్టీవర్డ్ తలుపు తడితే లేచివెళ్ళి తలుపు తెరిచాడు.

"లంచ్ ఆర్డర్ ఇస్తారా" అడిగా డతను ఆంగ్లంలో. సుందర్రావుకోసం డయట్‌లంచ్, తనకు కాంటినెంటల్ లంచ్ ఆర్డర్ చేశాడు దామోదర్. స్టీవర్డ్ వెళ్లాక, సోఫాలో కూర్చుని ఎకనామిక్ టైమ్స్ తిరగేస్తున్న సుంద ర్రావు కేసి చూశాడు దామోదర్ అతని వయసు అరవైపయినే అయినా, మనిషి దృఢంగా వుంటాడు. జుట్టుకూడా ఏ మాత్రం నెరవలేదు. కానీ జబ్బుపడి వుండటంతో నీరసంగా వున్నాడు. ఈ వారం పదిరోజులనుంచీ, అన్నీ దామోదరే అందిస్తున్నాడు

ఇటువంటి పరిస్థితిలో అతన్ని చంపడం ఏమంత కష్టంకాదు. కానీ ప్లాన్ గట్టిదయి వుండాలి.

ఆ రాత్రంతా దామోదర్ ఈ ఆలోచనతోనే గడిపాడు ఎన్నో మార్గాలు ఆలోచించాడు కానీ ఏదీ ప్రాక్టికల్‌గా కనిపించలేదు. ప్రతీ ప్లాన్‌లోనూ ఏదోలోపం ... పయిగా, ఏంచేసినా ఈ మూడురోజుల్లోనే చేయాలి

మర్నాడు ప్రొద్దున్నే 5 గంటలకి దామోదర్‌ని తట్టి లేపాడు సుందర్రావు "గుడ్ మార్నింగ్ లేస్తావా, కాఫీ తాగి అలా డెక్ మీదకి వెళ్ళొద్దాం" సుందర్రావుకి మార్నింగ్ వాక్ అల వాటు. నౌకలో అది సాధ్యపడదు, పయిగా ఇప్పుడు ఒంట్లో నీరసంగావుంది ఎంతో దూరం నడవలేడు వీల్ ఛైర్‌ని డెక్ రైలింగ్ దగ్గరగా ఆపి, రైలింగ్‌ని ఆనుకుని నిలబడ్డాడు దామోదర్ సుందర్రావు అలాగే కూర్చుని సూర్యోదయం చూస్తున్నాడు ఎంతో ప్రశాంతంగా వుంది వాతావరణం. సముద్రం మీదుగా వస్తున్న తేమతో కూడిన గాలి వెచ్చగా మొహానికి తగు ల్తోంది. దామోదర్ రైలింగ్ మీదుగా కిందికి తొంగిచూశాడు ఎంత కాదన్నా నీటిమట్టం ముప్పై అడుగుల దూరంలో ఉంది.

చుట్టూ ఎవ్వరూలేని సమయం చూసి సుందర్రావుని సముద్రంలోకి తోసేస్తే? ప్చ్ ... లాభంలేదు ఈ ప్లాన్లోకూడా లోపాలున్నాయి. ఉన్నట్టుండి సుంద ర్రావు కనిపించకపోతే ఎవరికైనా అను మానం వస్తుంది పైగా సుందర్రావు కేకలు ఎవరికైనా వినబడవచ్చు

దామోదర్ నిలబడివున్న స్థలానికి పదిగజాల దూరంలో రైలింగ్ నాను కుని ఒక యూరోపియన్ నిలబడి పైప్ కాల్చుకుంటున్నాడు గత రెండు రోజు లుగా అతను అదే స్థలంలో అలాగే నిలబడి వుండడం దామోదరంకి గుర్తు ఉంది. కొందరు యూరోపియన్లు అంతే తమ అలవాట్లు నియమంగా పాటిస్తారు

ఆ మర్నాడు కూడా ఆ యూరోపి యన్ ఇదే సమయానికి ఇలాగే వచ్చి నిలబడతాడా?

దామోదర్ మనస్సులో మరో ప్లాన్। అతని పెదాలమీద చిరునవ్వు మెది లింది. . ఈ ప్లాన్ బావుంది. కానీ ఇందులో రిస్క్ చాలావుంది. ఆ యూరోపియన్ మర్నాడు కూడా ఇలాగే వచ్చి నిలబడితేనే తన ప్లాన్ విజయ వంతం అవుతుంది. అదే రిస్క్। ... అయినా తను రిస్క్ తీసుకోకపోతే ఎలా? ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. తన ప్లాన్ గురించి దామో దర్ మరికొంత ఆలోచించాడు. ఆలో చించినకొద్దీ అది మరింత నచ్చింది. ఈ రెండు రోజులుగా చూస్తున్నది కదా, ఆ యూరోపియన్ తప్ప ఆ సమయంలో మరెవ్వరూ డెక్ పైకిరారు. ఎవరొచ్చినా రాకపోయినా యూరోపి యన్ తప్పకుండా వస్తాడు అతని కంటె ముందు రేపు తను సుందర్రా వుని అక్కడికి తీసుకురావాలి।

సుందర్రావుకేసి జాలిగా చూశాడు దామోదర్. గుండెజబ్బుమనిషి బతికినా ఇంకెన్నాళ్ళు? అయినా జీవితంలో అతను అనుభవించని సుఖం ఏముం దనీ, డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకుని పెళ్ళికూడా చేసుకోలేదు కాబట్టి అటువంటిబంధాలూ,బాధ్యతలూ కూడా లేవు సుందర్రావుని చంపాలను కోవడంలో తప్పేమీ లేదనిపించింది దామోదర్ కి

ం ం ం

ఆరోజు రాత్రి త్వరగానే భోజనం పూర్తి చేశారిద్దరూ, సుందర్రావు చద రంగం ఆడదామంటే తనకంత గా ఆసక్తి లేకపోయినా, అతని చివరి కోరిక ఎందుకు కాదనాలని పించింది ఒప్పుకున్నాడు దామోదర్ ఆటలో రెండుసార్లు సుందర్రావుకి "చెక్" చెప్పాడు సుందర్రావు తెలివిగా తప్పిం చుకుంటూ, "ఆట అంత సులభంగా' అయిపోతుందా? పూర్తిగా ప్లాన్ చేసుకోకుండా చెక్ అంటా వెందుకూ?" అన్నాడు నవ్వుతూ.

"ఈ సారి నా ప్లాన్ కు తిరు గుండదు చూస్తూ ఉండండి" అన్నాడు దామోదర్ వస్తున్న కోపాన్ని దిగ మింగుతూ తను కోపానికి తావివ్వ కూడదు కోపం వస్తే ప్లాన్ దెబ్బ తింటుంది చెస్ బోర్డుమీద పావుల్ని పరిశీలనగా చూశాడు దామోదర్. తన పథకం అతనికి తెలియకుండా



లయన్ స్టైల్



జీవీయస్మూర్తి

వుండాలని అంతకు ముందు చెక్ చెప్పిన నైట్‌ని వెనక్కి జరిపాడు. సుందర్రావు అఫెన్స్‌లోకి దిగాడు. వరసగా రెండు బిషప్స్‌ని కాజేశాడు. కానీ దామోదర్ నైట్ సపోర్టుతో క్వీన్‌ని ముందుకు జరిపి రూక్‌తో చెక్ అండ్ మేట్ చేశాడు. ఇక తప్పించుకోవడానికి అవకాశం లేదని సుందర్రావుకి తెలిసిపోయింది.

"వెరీగుడ్" అంటూ ముందుకు వంగి దామోదర్ వీపు తట్టి లేచి నిలబడ్డాడు.

"ఇహ పడుతుందాం, మరో రెండు రోజుల వరకూ మనకి బోర్ తప్పదు" అన్నాడు సుందర్రావు కాన్వేసాగి.

'మరో పది గంటలే ఆ తరువాత నీ కెటువంటి బోర్డమ్ వుండదులే' అనుకున్నాడు దామోదర్ మనస్సులో.

○ ○ ○

"దామోదర్"

"ఆఁ" సుందర్రావు పిలుపుకి వెంటనే సమాధాన మిచ్చాడు దామోదర్, అతను మెలకువగానే వున్నాడు.

"టైం ఎంతయింది?"

"నాలుగుంపావు" అన్నాడు దామోదర్. ఫర్వాలేదు తను ఊహించినట్టే లేచాడు సుందర్రావు.

"లైట్లు ఆన్ చేస్తావా, బాత్రూంకి వెళ్ళివస్తా"

ఇదికూడా ప్లాన్‌లో ఊహించినదే. లైటు వేశాడు దామోదర్, స్లిప్పర్స్ వేసుకొని సుందర్రావు బాత్‌రూంకేసి వెళ్తుంటే, చప్పుడు చెయ్యకుండా దామోదర్ అతని వెనకాలే వెళ్ళాడు. బాత్‌రూంలో కెళ్ళి తలుపువేసుకుందామని వెనక్కితిరిగిన సుందర్రావు, దామోదార్ తనవెనకే వుండడంచూసి

ఉలిక్కిపడ్డాడు, అతనింకా తేరుకోక ముందే దామోదర్ అతన్ని తోసుకుంటూ బాత్రూంలోకి వెళ్లి తలుపు గడియ వేసేశాడు. సుందర్రావు మొహంలో ఆశ్చర్యంతోపాటు కోపం

"వాట్ డూ యు థింక్ యు ఆర్ డూయింగ్?"— సుందర్రావు గట్టిగా అరిచాడు దామోదర్ సమాధానం చెప్పలేదు సుందర్రావుని బాత్ టబ్ వైపుకి తోశాడు బాత్‌టబ్‌లో అంచువరకే నీళ్లనింపి పెట్టాడు, సుందర్రావుకి విషయం అర్థమైవుండాలి. మళ్లా తనని బాత్‌టబ్ వైపుకి తోసేందుకు ముందుకు వస్తున్న దామోదర్‌ని బలమంతా ఉపయోగించి వెనక్కి నెట్టేశాడు సుందర్రావుకి అంతబలం వుంటుందని ఊహించని దామోదర్ ఆశ్చర్యపోయాడు అతను తేరుకునే లోగా పిడికిలి బిగించి డొక్కలో బలంగా గుద్దాడు సుందర్రావు బాధగా మూలిగి, వాష్‌బేసిన్ మీద తూలిపడ్డాడు దామోదర్ అతనికి రోషం పొడుచుకు వచ్చింది. ముసలివాడు, పయిగా జబ్బు మనిషి, తనని పడేస్తాడా? .. కానీ తను కోపం తెచ్చుకోకూడదు, కోపానికి తావిస్తే ప్లాన్ దెబ్బతింటుంది ... దామోదర్ వెంటనే లేచి నిలబడ్డాడు. సుందర్రావు బాత్ రూం తలుపు గడియ తీస్తున్నాడు. అతన్ని బయటకు వెళ్లనివ్వకూడదు. కాబిన్‌లోకి వెళ్ళి రూం సర్వీస్ బెల్ నొక్కితే క్షణంలో బట్లర్ వచ్చేస్తాడు. ఓ . . ఒక్క ఉదుటున వెళ్ళి సుందర్రావుని బలంగా వెనక్కులాగి, మెడ మీద కరాటె స్ట్రోక్ లాంటిది ఇచ్చాడు అతని కుడిచెయ్యి వెలితిప్పి పట్టుకొని బాత్‌టబ్ వైపుకి బలవంతంగా నడిపించాడు. దామోదర్ చెయ్యాలనుకుంటున్నదేమిటో సుందర్రావుకి పూర్తిగా అర్థమయిపోయింది.

"ప్లీజ్, దామోదార్! వదులు నీకేం కావాలో చెప్పు" సుందర్రావు ప్రాధేయపడుతున్నా లెక్క చేయలేదు దామోదర్, అతని ప్లాన్‌లో మనస్సు మార్చుకునే ప్రశక్తే లేదు.

చేతని మరింతగా మెలివేసి పట్టుకుని, సుందర్రావుని బాత్ టబ్‌లోకి తోసేశాడు బాత్‌టబ్‌లో బోర్లాపడి, లేవడానికి ప్రయత్నిస్తున్న సుందర్రావుని లేవనివ్వకుండా వీపు మీద కాలు పెట్టి నొక్కి నిలబడ్డాడు ఊపిరి ఆడక సుందర్రావు నోట్లోంచి రెండు నిముషాలవరకు నీటి బుడగలు వచ్చి, క్రమక్రమంగా ఆగిపోయాయి. దామోదర్ సుందర్రావు వీపు మీదంచి నెమ్మదిగా కాలు తీశాడు నుదిటిమీది చెమట తుడుచుకుంటూ, తరువాత చెయ్య వలసిన పని గురించి ఆలోచించసాగాడు. .


బాత్‌టబ్‌లో నిర్జీవంగా పడివున్న సుందర్రావు శరీరాన్ని బయటకి తీసి

నైట్ కోట్ విప్పేశాడు. కాబిన్‌లో కి సుందరరావు సూట్‌కేసులోంచి మరో నైట్ కోట్, టవల్ తీసికొచ్చి, సుందరరావుని తుడిచి, నైట్ కోట్‌ని తొడిగాడు. అతన్ని ఈడ్చుకుంటూ కాబిన్లోకి తీసుకొచ్చి అక్కడేవున్న వీల్ ఛైర్‌లో కూర్చోపెట్టాడు. సుందరరావు మొహంలో అతను చనిపోతున్నప్పుడు అనుభవించిన బాధ వికృతంగా అలాగే వుండిపోయింది. తల ఒక పక్కకి వాలిపోయింది. దామోదర్‌కి ఇది నచ్చలేదు దివాన్ మీద వున్న చిన్న కుషన్ తెచ్చి తల కిందగా అమర్చాడు తువ్వాలుతో సుందరరావు మొహం, తల మళ్ళీ తుడిచి, జుట్టు బ్రష్ చేశాడు. కళ్ళజోడు పెట్టి కొంచెం వెనక్కి జరిగి, తన పనితనం పరిశీలించుకున్నాడు. ఫరవా లేదు క్యాజువల్‌గా చూస్తే, సుందరరావు కూర్చోవడం అసహజంగా ఏమీలేదు. దారిలో ఎవరూ పలకరించకుండా ఉండాలి టైం చూసుకున్నాడు దామోదర్ 5 గంటలు వెంటనే డెక్ పైకి వెళ్ళిపోవడం మంచిది లేకపోతే ఆ యూరోపియన్ తనకంటే ముందు అక్కడికి చేరుకోవచ్చు గబగబా, వీల్ ఛెయిర్ తోసుకుంటూ బయటకు నడిచాడు దామోదర్ కాస్త ఆగి తన జుట్టు బట్టలు సవరించుకొని ముందుకు కదిలాడు. పాసేజ్‌లో ఎవ్వరూ కనిపించలేదు. డెక్ చేరుకునే వరకూ ఎవరూ ఎదురవకపోతే— ఇక తన ప్లాన్ సక్సెస్ అయినట్టే.


"గుడ్ మార్నింగ్ మిస్టర్ దామోదర్"— కెప్టెన్ మల్హోత్రా వెనకనించి పలకరించాడు అతను తన వెనకనించి రావడం దామోదర్ గమనించలేదు, అతని గుండె వేగంగా కొట్టుకుంటోంది.

కెప్టెన్ మాల్హోత్ర సుందరరావుని పలకరిస్తాడా?" ఆ అవకాశం ఇవ్వకుండా తను వేగంగా నడిచి వెళ్ళిపోతే . వద్దు ... ఉన్నట్టుండి తన నడక వేగం పెంచితే అతనికి అనుమానం వస్తుంది పయిగా సుందరరావు తలకుదుపుకి పక్కకి ఒరిగిపోవచ్చు. ఊపిరి బిగపట్టి వెనక్కి తిరిగి మాల్హోత్రాని గ్రీట్ చేశాడు దామోదర్.

"గుడ్ మార్నింగ్ సుందరరావు గారు! హౌ ఆర్ యు టుడే?" అని, సమాధానం కోసం ఎదురు చూడకుండా ముందుకు సాగిపోయాడు మాల్హోత్రా దామోదర్ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు గండం తప్పింది ... డెక్ చేరుకునేవరకు దారిలో మరెవ్వరూ కనబడలేదు. నేల తుడుస్తున్న సైలర్స్ ఇద్దరూ మర్యాదగా పక్కకు జరిగి దారి



# తేనెపట్టు స్టైల్



టి.వి.యస్. మూర్తి

యిచ్చారు వాళ్లు సుందర్రావు కేసి చూడలేదు. డెక్ పయిన దామోదర్ ఊహించినట్టు ఎవరూలేరు .. వీల్ చెయిర్ రైలింగ్ దగ్గర ఆపి, టైం చూసుకున్నాడు. 5 05.... అంటే, మరో అయిదారు నిముషాల్లో యూరోపియన్ వచ్చేస్తాను అతనికి సుందర్రావు వీపు మాత్రమే కనిపిస్తుంది.

సూర్యుడు ఉదయిస్తున్నాడు సముద్రం నిర్మలంగా ఉంది సుందర్రావు మృతదేహం ప్రక్కనే, దామోదర్ యూరోపియన్ కోసం అసహనంగా ఎదురుచూస్తున్నాడు. రోజూ వచ్చేవాడు ఇవాళ యింకా ఎందుకు రాలేదు?

అతను ఒకవేళ రాకపోతే?

ఏం చెయ్యాలో దామోదర్ కి తోచడం లేదు ఆ యూరోపియన్ తన ట్రంప్ కార్డ్ అతను రాకపోతే తన ప్లాన్ ఫలించదు. ఆలోచిస్తున్న కొద్దీ మతిపోతోంది దామోదర్ కి

అంతలో ఎదురుచూసిన యూరోపియన్ రానేవచ్చాడు!

హమ్మయ్య! అదృష్టం అంటే యిలా ఉండాలి— అన్నీ అనుకున్నట్టే జరుగుతున్నాయి.

ఇక క్లైమాక్స్!

యూరోపియన్ దామోదర్ ని చూసి వేవ్ చేశాడు. దామోదర్ చిరునవ్వు తెచ్చిపెట్టుకుంటూ చేయూపాడు,

గుడ్! ఇదికూడా, తను ఊహించినట్టే జరుగుతోంది. తను ఆశించినట్టే యూరోపియన్ తనకు పదిహేను ఇరవై గజాల దూరంలో నిల

బడ్డాడు. ఇప్పుడు తను చెయ్యవలసిందల్లా, అతను మరోవైపు చూస్తున్నపుడు సుందర్రావుశరీరాన్ని సముద్రంలోకి తోసేసి, వెంటనేగట్టిగా అరుస్తూ తనుకూడా సముద్రంలోకి దూకెయ్యటం ప్రమాదవశాత్తూ సుందర్రావు సముద్రంలో పడిపోయాడనీ, అతన్ని పట్టుకోబోయి తనుకూడా సముద్రంలో పడ్డాననీ, యూరోపియన్ అనుకొని. నౌక గార్డ్‌ని పిలుస్తాడు. పాఖ్య నౌకఆపి- లైఫ్ బోట్స్ సాయంతో తనని రక్షిస్తారు. అంతవరకూ, ఎలాగోలాగ తను ఈతకొడుతూ వుండాలి, ఫరవాలేదు, స్విమ్మింగ్‌లో తనకామాత్రం ప్రావీణ్యం వుంది .... సుందర్రావు కోసం గాలిస్తే అతని శవం దొరుకుతుంది. జబ్బుమలిషి, ఈదలేక మునిగి పోయాడని అనుకుంటారు ఎవరికైనా అనుమానం వచ్చిపోస్టుమార్టమ్ చేయించినా, 'డెత్ డ్యూటు డ్రౌనింగ్' అన్న రిపోర్టు వస్తుంది .... కాప్టన్ మల్హోత్రా. యూరోపియన్ సుందర్రావుని వీల్ ఛైర్‌లో కూర్చుని వుండగా చూసారు కాబట్టి ఎవరికీ అనుమానం రాదు .. ఇంతమంచి ప్లాన్ వేట్టినందుకు తనని తానేఅభినందించుకున్నాడు దామోదర్ ఇక తన ప్లాన్ సక్సెస్ అయినట్టే! ... సుందర్రావు బెడద తనకింక వుండదు.

యూరోపియన్ వైపు కాలుస్తూ, రైలింగ్ మీద మోచేతులు ఆనించి పరధ్యానంగా ఎటో చూస్తూనిలుచున్నాడు.

ఇదే దామోదర్ ఎదురు చూసిన తరుణం.

అతనిక ఆలశ్యం చెయ్యలేదు వెంటనే సుందర్రావు చేయి తనభుజం మీదుగా వేసుకుని, అతని శరీరాన్ని రైలింగ్ మీదనుంచి సముద్రంలోకి తోసేశాడు క్షణంకూడా ఆలస్యంచెయ్యకుండా తను సముద్రంలోకి దూకేస్తూ, హెల్ప్! హెల్ప్! అంటూ బిగ్గరగా అరవసాగాడు.

ముప్ఫయి అడుగుల ఎత్తునుంచి దూకడంతో, దామోదర్ ముందు సముద్రంలో మునిగి, ఈదుకుంటూ పైకితేలాడు. ఊపిరి పీల్చుకొని, హెల్ప్ హెల్ప్ అని మళ్లా అరిచాడు. నౌకవేగంగా ముందుకు సాగిపోతుంది. నౌకతోపాటు ఈదటానికి ప్రయత్నిస్తున్నాడు. దామోదర్ . ఈపాటికి యూరోపియన్ నౌక గార్డ్సుని పిలిచి వుండాలి . తను మరో పదినిముషాలు ఇలా ఈదగలిగింవాలు: వాళ్లు లైఫ్ బోట్స్‌తో వచ్చి తనని రక్షిస్తారు .. నౌకముందుకు సాగిపోతూనే వుంది ఇటు దామోదర్ ఈదలేక పోతున్నాడు, అతనికీ, నౌకకీ మధ్య దూరం పెరిగి పోతోంది.

బాస్టర్డ్స్! ఎంతకీ రారేమిటి?

"హెల్ప్" గొంతుచించుకొని మరోసారి అరిచాడు దామోదర్ అప్పటికే నౌక అతనికి రెండు ఫర్లాంగుల దూరం వెళ్ళిపోయింది అతని అరుపులు ఎవ్వరూ వినిపించుకోలేదు

డెక్ మీద యూరోపియన్ అలాగే నిలబడి సిగార్ కాలుస్తూ, ఎటో చూస్తున్నాడు. అంతలో అతని భార్య అతని కోసం వచ్చింది సైగచేసి, టీతాగడానికి రాలేదేమని అడిగింది. సూర్యోదయం చూస్తూ వుండిపోయాననీ, ప్రకృతి ఎంత ప్రశాంతంగా వుందో చూడమనీ, అతను కూడా సైగలలో చెప్పాడు, ఆమె నవ్వుతూ వచ్చి అతని పక్కనే నిలబడింది

వాళ్లిద్దరూ పుట్టుకతోనే మూగవాళ్లు చెవిటివాళ్లు

★ ★ ★

## ఇండియా
## ఓ ఇండియా!!

కురుస్తోన్న చలి చినుకుల్లో
మెరుస్తోన్న చిరు జ్వాలలు।
దీపిస్తోన్న లేయెండ చితుకుల్లో
హసిస్తోన్న తుహిన కీలలు।

కొండ గుండెల చాటునుంచి
అడివి కండల చోటునుంచి
ఎక్కు పెట్టిన ఆయుధాల తహతహ।
సిరల్లో
ధమనుల్లో
పోటెత్తిన నెత్తురు సంద్రాలు।
కాశ్మీరం జడకొప్పు
ఆదిగా
కన్యాకుమారి పాద మంజీరాలు
తుదిగా
నవ సమాజానంద సంబరాల
జాతర సందడికోసం
ఆశగా
ఆబగా
కోటానుకోట్ల నయనాల నిర్నిమేష
నిరీక్షణ।
అహర్నిశలూ అంతులేని ప్రతీక్షణ

-పడాల రాములు-